నడ్డి విరుస్తున్న వడ్డీ

- కట్టలేక అవస్థలు పడుతున్న గిరిజనులు
- నూటికి 10 నుంచి 12 శాతం వసూలు
- ఏజెన్సీలో ఆంధ్రా ఫైనాన్సర్ల దందా !
- చోద్యం చూస్తున్న అధికారులు

హోటల్ చిరు వ్యాపారి వద్ద డబ్బులు వసూలు చేస్తున్న ఫైనాన్స్‌వ్యాపారి(ఫైల్)

వాజేడు, నవంబర్ 3 : ఏజెన్సీ గ్రామాల్లో వారం వారం వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతున్నది. ములుగు జిల్లా వెంకటాపురం పోలీస్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం, వాజేడు, పేరూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన కొందరు ఫైనాన్స్‌వ్యాపారులు పేద గిరిజనుల నుంచి అధిక వడ్డీ వసూలు చేస్తూ వారి నడ్డి విరుస్తున్నారు. భద్రాచలం కేంద్రంగా మకాం వేసిన కొందరు ఫైనాన్స్ వ్యాపారులు రింగ్‌గా ఏర్పడి సోమవారం నుంచి ఆదివారం వరకు రోజుకు ఒకరు చొప్పున డైలీ, వారం వారం ఫైనాన్స్ నడుపుతున్నారు. వాజేడు, వెంకటాపురం మండలాల్లోని చిరు వ్యాపారులు, కూలీల అవసరాలను ఆసరాగా చేసుకొని రూ.వెయ్యికి 12 వారాలు వారానికి రూ.100 చొప్పున రూ.12వందలు, రూ.5వేలకు వారానికి రూ.500 చొప్పున 12వారాలు రూ.6వేలు, రూ.10వేలకు రూ.12,500 వసూలు చేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అయితే వీరిపై ఫిర్యాదు చేస్తే మళ్లీ అవసరానికి డబ్బులు ఇవ్వరేమోనని బాధితులు వెనుకంజ వేస్తున్నారు. మైక్రో ఫైనాన్స్‌కు ఏజెన్సీలో ఎలాంటి అనుమతులు లేనప్పటికీ కొంత మంది అధికారులకు మామూళ్లు ఎరచూపి వ్యాపారులు వడ్డీ వ్యాపారాన్ని యథేచ్ఛగా నడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నారు. రోజువారీ కూలీకి వెళ్లే వారు వారంలో సంపాదించిన మొత్తాన్ని వడ్డీలకే చెల్లించాల్సి వస్తున్నది. ఒక వారం చెల్లించకుంటే దానికి వ్యాపారులు చక్రవడ్డీ వసూలు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫైనాన్సర్లు ప్రామిసరీ నోట్లపై సంతకాలు చేయించుకోవడంతోపాటు వారి ఆధార్, రేషన్‌కార్డులు, ఇంటి పన్ను కాగితాలు వారి వద్ద ఉంచుకొని డబ్బులు చెల్లించని వారిని బెదిరింపులకు గురిచేస్తున్న ఘటనలు సైతం చోటుచేసుకుంటున్నాయి. ఈ దందా మొత్తం ఆంధ్రాకు చెందిన కొందరు వడ్డీ వ్యాపారులతోపాటు, చర్ల, వెంకటాపురం మండలాలకు చెందిన వారు స్థానికంగా ఉన్న కొందరితో కలిసి చేస్తున్నారని తెలుస్తున్నది. వీరు గుడుంబా తయారీదారులతో పాటు సరఫరాదారులకు సైతం ఫైనాన్స్ ఇచ్చి వారి అక్రమ వ్యాపారానికి పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఖమ్మం ఎస్పీగా పనిచేసిన ఆవుల వెంకటరంగనాథ్ తనదైన శైలిలో వడ్డీ వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట వేశారు. దీంతో కొన్నాళ్లు వారు వ్యాపారాలను నిలిపివేశారు. అనంతరం అయన బదిలీ, జిల్లాల పునర్విభజనతో ఫైనాన్సర్లు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. నూటికి రూ.10నుంచి రూ.12కు పైగా వడ్డీ వసూలు చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పేదలను నిలువు దోపిడీ చేస్తున్న వారికి అడ్డుకట్ట వేయాలని మండల వాసులు కోరుతున్నారు.

పేదలను దోచుకుంటున్నారు..

పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీ వ్యాపారులు అప్పులు ఇచ్చి అధిక వడ్డీ వసూలు చేస్తూ దోచుకుంటున్నారు. దీంతో చిరు వ్యాపాలు, కూలీలు తాము చేసిన కష్టం మొత్తం వారికే చెల్లించాల్సి వస్తున్నది. అధికారులు దృష్టి సారించి అక్రమంగా అధిక వడ్డీ వసూలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలి.

- సాధనపల్లి సుధీర్, కొప్పసూరు

అనుమతి ఎవరిచ్చారు..?

ఏజెన్సీప్రాంతంలో 1/70యాక్టు అమలు ఉన్న చోట అక్రమ ఫైనాన్స్ నిర్వహణకు ఎవరు అనుమతులు ఇచ్చారు. చిరు వ్యాపారులకు పెట్టుబడి పేరుతో నగదు ఇచ్చి వారినుంచి పెద్ద ఎత్తున 12 శాతానికి పైగా వడ్డీలు వసూళ్లు చేసే వ్యాపారులపై అధికారులు చర్యలు తీసుకొవాలి.

- కొర్స నరసింహామూర్తి, ఏఎన్ఎస్ రాష్ట్ర నాయకుడు

అక్రమంగా ఫైనాన్స్ చేస్తే కఠిన చర్యలు

ఇంత వరకు అక్రమ ఫైనాన్స్ విషయం నా దృష్టికి రాలేదు. బాధితులు ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పల్లెల్లో ఫైనాన్స్ వ్యాపారం పేరుతో అధిక వడ్డీలు వసూలు చేస్తే నేరుగా పోలీస్ స్టేషన్‌లో నేరుగా ఫిర్యాదు చేయాలి. అక్రమ వ్యాపారం కోనసాగించే వారిపై నిఘాపెట్టి కఠిన చర్యలు తీసుకుంటాం.

- బండారు కుమార్, వెంకటాపురం సీఐ

'బిల్ట్ కార్మికులకు సమాధానం చెప్పాలి'

మంగపేట, నవంబర్ 3 : వేతన సెటిల్‌మెంట్ ప్రక్రియలో కార్మికులకు జరిగిన అన్యాయంపై జేఏసీ నాయకులు కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ మెయిన్ గేటు వద్దకు వచ్చి సమాధా నం చెప్పాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ గేటు వద్ద ఆదివారం పలువురు కార్మికులు తమకు జరిగిన అన్యాయంపై నిరసన తెలిపారు. మొదటి నుంచీ యాజమాన్యం, జేఏసీ నాయకుల విధానం పరిశీలిస్తే తమ వేతనాలు పంచుకున్నట్లుగా ఉందన్నారు. 2020 వరకు తమకు రావాల్సిన అన్ని చెల్లింపులు జరుపాలని డిమాండ్ చేశారు. రఘునాథపల్లి వద్ద ఉన్న బిల్ట్ ఫ్యాక్టరీకి చెందిన భూముల అమ్మకాల సమయంలో కూడా జేఏసీ నాయకులు నిజాయతీగా వ్యవహరించలేదని ఆరోపించారు. అసలు కార్మికులను మోసం చేసింది ఫిన్ క్విస్ట్ సంస్థా, ఎన్‌సీఎల్‌టీ కోర్టా, జేఏసీ నాయకులా అనేది స్పష్టం చేయాలన్నా రు. 200మంది కార్మికులు మీకు డబ్బులు ఇస్తే వేసి న కేసు మీ సొంత నిర్ణయాలతో ఎలా వాపస్ తీసుకుంటారని ప్రశ్నించారు. కోర్టు కేసు నడపటానికి డ బ్బే కావాలంటే యూనియన్ ఆఫీసులు అమ్మి కేసు నడపవచ్చు కదా అని ప్రశ్నించారు. ఫ్యాక్టరీయే ఆగిపోయాక ఉన్న ఆ యూనియన్ ఆఫీసుల విషయం కూడా తేల్చాలని కోరారు. కొందరు నాయకులు బిల్ట్ లో స్క్రాప్ అమ్ముకొని రూ.కోట్లు సంపాదిస్తే, అమాయక కార్మికులు మాత్రం ఆకలిచావులకు గురవుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా జేఏసీ నాయకు లు నోరు విప్పాలన్నారు. కార్మికులు గూడ యాదగిరి, గుల్లగట్టు విజయరావు, బత్తుల వెంకటనారాయణ, మిరియాల గోపాలరెడ్డి, రామారావు, తాటి వెంకటేశ్వర్‌రావు, పంజాల శేఖర్, నాగిశెట్టి రాంబా బు, పల్లి భాస్కర్, జానకి రావు, లింగయ్య, వాసు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుంటాం

గోవిందరావుపేట, నవంబర్ 3 : గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ముందుంటుందని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు. మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఎస్సీ ఆదే శాల మేరకు ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో సైడ్‌కాల్వలు, అంతర్గత రహదారులు, మంచినీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, దోమల నివారణపై ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీకి విద్యార్థి ఎంపిక

ములుగురూరల్, నవంబర్ 3 : రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు తమ పాఠశాలకు చెందిన విద్యార్థి అరవింద్ ఎంపికైనట్లు దేవగిరిపట్నం ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం సూర్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్-17 హాకీ క్రీడలో ప్రతిభ కనబర్చి ఈ నెల 5నుంచి 7వ వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటాడని ఆయన పేర్కొన్నారు.

అక్రమంగా ఇసుక తరలింపు

తాడ్వాయి, నవంబర్ 3 : మండలంలోని మేడారంలో గల జంపన్నవాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ప దుల సంఖ్యలో ట్రాక్టర్లను ఏర్పాటు చేసి, వాగులో రోడ్డును సైతం ఏర్పాటు చేసి దర్జాగా జేసీబీతో లోడింగ్ చేస్తూ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఇసుకను తరలిస్తున్నారు. మేడారం తోపాటు పరిసర గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లు కొత్తూరులో లెవల్ కాజ్‌వే వద్ద వా గులో నుంచి ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు. ఆదివారం ఇసుక తరలింపును కొందరు గ్రామస్తులు వ్యతిరేకించడంతో నిలిపివేశారు. తన పట్టా భూమిలో రెడ్డిగుడెంకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఇసుకను తరలిస్తున్నారని రాములు అనే రైతు వాపోయాడు. ఈ విషయమై తహసీల్దార్ గిరిబాబును వివరణ కోరగా ఇసుక తరలింపునకు ఎలాం టి అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని విచారణకు ఆర్ఐను పంపించామని తెలిపారు. విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలి

ములుగురూరల్, నవంబర్ 3 : ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండంలోని సర్వాపురం గ్రామంలో పార్టీ 4వ మహాసభను గుండెబోయిన రవిగౌడ్, కొర్ర రాజు అధ్యక్షతన నిర్వహించగా వెంకట్‌రెడ్డి హాజ రై మాట్లాడారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శిగా ఎండీ గఫూర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, తవిటి నారాయణ, బిక్కినేని రామారావు, వేణు, రాజు, రఘుపతిరావు, వెంకన్న, సునిల్, లింగమూర్తి, ముత్తారావు, రమేశ్, పాణి, రవి, తిరుపతి, శ్రీను పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మంగపేట/గోవిందరావుపేట, నవంబర్ 3 : కమలాపురంలో, చల్వాయిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, పీఏసీఎస్ సీఈవో తిరుపతి, డైరెక్టర్ సదానందం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఆయా కార్యక్రమాలల్లో సీఈవో జగన్నాథరావు, రైతు బంధు సమితి జిల్లా మాజీ సభ్యుడు పచ్చా శేషగిరిరావు, సహకార సంఘం డైరెక్టర్లు సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, నర్రా శ్రీధర్, కొనుగోలు కేంద్ర ఇన్‌చార్జి వీరగాని సాయిరాం, రైతులు పున్నారావు, కృష్ణయ్య, పద్మారావు, రవి, పైడాకుల కృష్ణమూర్తి, తేళ్ళ హరిప్రసాద్, వేల్పుగొండ ప్రకాశ్, మాజీ ఎంపీటీసీ చాపల ఉమ, మేకల సుదర్శన్‌తో పాటు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడులు

ఏటూరునాగారం, నవంబర్ 3 : మండలంలోని చెల్పాక అటవీ ప్రాంతంలో ఆదివారం కోడి పందేల స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. అడవిలో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై తాజుద్దీన్ దాడులు నిర్వహించారు. ఈ మేరకు అక్కడికి వెళ్లి పందెంలో పాల్గొన్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

బెల్ట్ షాపుల్లో చోరీ

ఏటూరునాగారం, నవంబర్ 3 : మండల కేంద్రంలోని బెల్టుషాపుల్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు రెండు బెల్టుషాపుల్లో చొరబడి మద్యం సీసాలు ఎత్తుపోయినట్లు తెలుస్తోంది. తాళాలు పగులగొట్టి లోనికి వెళ్లారు. నగదుతోపాటు మద్యం సీసాలు ఎత్తుకపోయారు. గతంలో కూడా దొంగలు బెల్టుషాపుల్లో చోరీకి పాల్పడి మద్యం, నగదు ఎత్తుకుపోయారు. ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

బీరన్న గుడిని ఢీకొట్టిన కారు

నలుగురికి గాయాలు

ములుగురూరల్, నవంబర్ 3 : ములుగు మండలంలోని మల్లంపల్లి జాతీయ రహదారిపై ఉన్న బీరన్న గుడిని కారు ఢీకొన్న ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ములుగు జీపీ పరిధిలోని పాల్‌సాబ్‌పల్లికి చెందిన తైరెడ్డి సుధాకర్‌రెడ్డి హైదరాబాద్‌లో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సుధాకర్‌రెడ్డికి చెందిన టీఎస్07జీఆర్1566 హుండాయి క్రెటా కారులో ములుగు మండలం కన్నాయిగూడెం గ్రామానికి చెందిన రావుల రాజేశ్వర్‌రావు, భూషణం, ఖిలా వరంగల్‌కు చెందిన సత్యనారాయణ కలిసి శనివారం రాత్రి ములుగు నుంచి హనుమకొండకు వెళ్తున్నారు. ఈ క్రమంలో మల్లంపల్లి గ్రామం దాటే క్రమంలో జాతీయ రహదారిపై ఉన్న బీరన్న గుడిని అదుపు తప్పి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా వారిని 108లో హనుమకొండ దవాఖానకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

కారును ఢీకొట్టిన ఇసుక లారీ

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 3 : మండలంలోని ఒంటి మామిడి గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి ఇసుక లారీ కారును ఢీకొట్టింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. వెంగళరావుపేట గ్రామానికి చెందిన వంశీ కారులో జగన్నాథపురం గ్రామానికి కుటుంబ సభ్యులతో వెళ్లి వస్తున్నాడు. ఒంటి మామిడి గ్రామ సమీపంలో వెంకటాపురం వైపు నుంచి వెళ్తున్న ఇసుక లారీ కారును ఢీకొట్టింది. వెంటనే కారులో ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసమైంది.

బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ జిల్లా కమిటీ

కృష్ణకాలనీ, నవంబర్ 3 : బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా క్యాతం మహేందర్, కో కన్వీనర్లుగా సామల హరీశ్, చెన్నవేణి అనిల్‌కుమార్, బండి రాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మిత్ర ఫౌండేషన్ ప్రచార కార్యదర్శిగా రాజ్‌కుమార్

మల్హార్, నవంబర్ 3 : మిత్ర ఫౌండేషన్ జిల్లా ప్రచార కార్యదర్శిగా తాడిచెర్ల గ్రామానికి చెందిన గుగ్లిళ్ల రాజ్‌కుమార్, టేకుమట్ల మండల కన్వీనర్‌గా మండలకేంద్రానికి చెందిన తిప్పన నాగరాజ్‌ను చైర్మన్ అట్టెం రమేశ్ ముదిరాజ్ నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి సాయం చేయడానికి ఒక అద్భుతమైన అవకాశం ఇచ్చిన చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

డీవైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

ములుగురూరల్, నవంబర్ 3 : ములుగులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం డీవైఎఫ్ఐ నాయకులు 44వ ఆవిర్భావ వేడుకలను నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, కమిటీ సభ్యులు సద్దాంహుస్సేన్, రాజ్‌కుమార్, దేవేందర్, మహేశ్, హరీశ్, సాగర్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

గణపురం : చిన్నారిని ఆశీర్వదిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం/ టేకుమట్ల/ భూపాలపల్లి రూరల్, నవంబర్ 3 : పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని, ఎవరూ అధైర్య పడొద్దని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. గణపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కార్యకర్త జగ్గా కృష్ణ కూతురును, ముస్సిపల్ పరిధి పుల్లూరిరామయ్యపల్లి గ్రామానికి చెందిన అయిత తిరుపతి కుమార్తె నిశ్చితార్థం, టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన మురహరి కృష్ణ-కోమల కూతురు శ్యామల- శ్రీకాంత్ వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ గణపురం మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేశ్, ఈర్ల సారయ్య, చాడ కిష్టస్వామి, కాళ్ల రంగయ్య, సుదర్శన్, విజేందర్, శ్రీను, టేకుమట్ల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, ఆకునూరి తిరుపతి, లింగారెడ్డి, ఉద్దమారి మహేశ్, కాసర్ల సంతోష్‌రెడ్డి, నల్లబెల్లి రవీందర్, పెరుకారి నర్సింగరావు, అన్నారెడ్డి, కొండ్ర ఓదెలు, బీ శంకర్, సారయ్య, అక్ర మ్, రాజు, దేవేందర్, కుమార్ పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక చేయూత

మంగపేట, నవంబర్ 3 : మండలంలోని వాడగూడెంకు చెందిన చింత శరణ్య వికారాబాద్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి, ఫీజు చెల్లింపులకు ఇబ్బందిపడుతున్నది. విషయం తెలుసుకున్న గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసీ విద్యా సహాయ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో సేకరించిన రూ.21,116లను ఆదివారం శరణ్యకు అందజేసి, ఆమెను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్యూ సభ్యులు కొమురం శివాజీ, చౌలం సాయిబాబు, వెంకట్, కొర్స ప్రశాంత్, గట్టిపల్లి నాని, బాడిష ఆది, గోండ్వాన ఫౌండేషన్ సభ్యులు గొరివేణి మల్లేశం, చింత సర్వేశ్, కొర్నెబెల్లి గణేశ్, గట్టిపల్లి అర్జున్, మడి సత్యం, మడి శోభన్ పాల్గొన్నారు.

బీసీ గణన పారదర్శకంగా నిర్వహించాలి

గోవిందరావుపేట, నవంబర్ 3 : బీసీ గణనను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని సీపీఎం ములుగు జిల్లా కార్యవర్గ సభ్యుడు భూరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. పార్టీ మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన నిర్వహించారు. సాంబశివ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ద్వారా కేటాయించాలని అన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, సభ్యులు ఆదిరెడ్డి, రాజేశ్, నాగరాజు, రామస్వామి, లెనిన్, కోటేశ్వర్‌రావు ఉన్నారు.

కాటారం పీహెచ్‌సీ వైద్యురాలిని సస్పెండ్ చేయాలి

మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్

హరితను పరామర్శిస్తున్న పుట్ట మధుకర్, నాయకులు

కృష్ణకాలనీ, నవంబర్ 3 : నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ రోగుల ప్రాణాలు తీస్తున్న కాటారం పీహెచ్‌సీ వైద్యురాలు మౌనికను వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గర్భిణి తోట హరిత డెలివరీ కోసం కాటారం పీహెచ్‌సీకి రాగా డాక్టర్ మౌనిక నిర్లక్ష్యంతో పాప చనిపోవడంతో జిల్లా ప్రధాన దవాఖానలో చికిత్స పొందుతున్న ఆమెను ఆదివారం మధు బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యురాలిపై తీసుకున్న చర్యలపై ఆయన డీఎంహెచ్‌వోను ఫోన్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఆస్పత్రి ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. డెలివరీ కోసం హరిత పీహెచ్‌సీకి రాగా వైద్యురాలు పరీక్షించి సోమవారం సాయంత్రం నొప్పులు రావడానికి ఇంజక్షన్ ఇచ్చి బుధవారం వరకు పట్టించుకోకుండా లేబర్ రూమ్‌లో ఉంచి, సాధారణ ప్రసవం చేస్తామంటూ కాలయాపన చేసిందన్నారు. దీంతో కడుపులో శిశువు మృతి చెందిందన్నారు. వైద్యురాలి కుటుంబ సభ్యులు అధికార పార్టీకి చెందిన వారనే గర్వంతో రోగులకు సరైన వైద్యం అందించకుండా విధుల్లో నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. హరిత భర్త అభిలాష్ ఆసుపత్రి వద్దనే ఉన్నప్పటికీ శిశువు చనిపోయిన విషయం చెప్పకపోవడం దారుణమన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హరితను జిల్లా ప్రధాన దవాఖానకు తరలించడంతో ఆమె ప్రాణాలతో బయటపడిందన్నారు. మంథని నియోజకవర్గంలో ఇప్పటి వరకు పోలీసులకు మాత్రమే కాంగ్రెస్ కండువాలు ఉన్నాయనుకున్నానని, డాక్టర్లకు కూడా మంథని ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యులు పార్టీ కండువాలు కప్పి తిప్పుతున్నారని మండిపడ్డారు. బాధితురాలు హరితకు వీలైనంత త్వరగా న్యాయం చేసేందుకు జిల్లా కలెక్టర్, డీఎంహెచ్‌వో చర్యలు తీసుకోవాలని మధు డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ కాటారం మండలం ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, ఎస్సీ సెల్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సడువలి, మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, కాటారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మండల లక్ష్మీరెడ్డి, నాయకులు జక్కు శ్రావణ్, నడివెద్ది శ్రీనివాస్ ఉన్నారు.

సేవాలాల్ సేన అనుబంధ సంఘాల

జిల్లా కమిటీల ఎన్నిక

కృష్ణకాలనీ, నవంబర్ 3 : సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్ ఆదేశాల మేరకు ఆదివారం అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా అధ్యక్షుడు భూక్యా సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో అనుబంధ కమిటీలు వేశారు. సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా అజ్మీరా సంతోష్‌నాయక్, సాంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా బోడ రామ్‌సింగ్ నాయక్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా హట్కర్ కిషన్ నాయక్, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా లావుడ్యా పార్వతి బాయ్, జిల్లా కార్యదర్శిగా బానోత్ సారమ్మ, భూపాలపల్లి టౌన్ అధ్యక్షురాలిగా జరుపుల పద్మాబాయి, టౌన్ ప్రధాన కార్యదర్శిగా బానోత్ మౌనిక, భూక్యా కావ్య, భూక్యా సారమ్మ, మాలోత్ ఝాన్సీ, ధరావత్ ఈరిబాయి, బానోత్ ఝాన్సీబాయ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు సురేశ్‌నాయక్ నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ధరావత్ శారదాబాయి, జిల్లా ఉపాధ్యక్షురాలు బోడ పద్మ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రూప్‌సింగ్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ వాలు నాయక్, మండల అధ్యక్షులు లావుడ్యా రాజు నాయక్, లావుడ్యా గోపాల్ నాయక్, ఇస్లావత్ శీనునాయక్, బానోత్ సమ్మయ్య నాయక్ పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాణరావు


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మొగుళ్లపల్లి, నవంబర్ 3 : ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కేంద్రాల్లో రైతులకు ఎటువం టి ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు జా గ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతి చేసుకునే క్రమంలో ఎటువంటి కొర్రీలు పెట్టొద్దని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, వైస్ చైర్మన్ కొంరోజ్ శ్రీనివాస్, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, పీఏసీఎస్ సీఈవో అప్పం సాగర్, కాంగ్రెస్ నాయకులు తక్కళ్లపల్లి రాజు, ఆకుతోట కుమారస్వామి, బండి సుదర్శన్‌గౌడ్, ఎర్రబెల్లి పున్నంచందర్‌రావు, మండ రవీందర్, గుండారపు తిరుపతి పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలందించాలి

భూపాలపల్లి రూరల్ : జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని 108,102 అత్యవసర సేవల జిల్లా మేనేజర్ మెరుగు నరేశ్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశించార